మెరుగైన వైద్య సేవలు అందించాలి

మాట్లాడుతున్న అదనపు జిల్లా వైద్యాధికారి కుడ్మెత మనోహర్

నార్నూర్, ఏప్రిల్ 4 : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని అదనపు జిల్లా వైద్యాధికారి కుడ్మెత మనోహర్ వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాశాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో వడదెబ్బ బారిన పడే అవకాశాలు ఉంటాయని, ప్రతి ఆశ కార్యకర్త అందుబాటులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండేలా చూడాలన్నారు. వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని, వంద శాతం ప్రసవాలు దవాఖానలో జరిగేలా ప్రోత్సహించాలన్నారు. హైరిస్క్ గర్భిణులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్వో విజయ్కుమార్, వైద్యాధికారి రాంబాబు, సీహెచ్వో లక్ష్మి, హెచ్ఈవో తులసీదాస్, పీహెచ్ఎన్వో సుశీల, హెల్త్ సూపర్ వైజర్ చరణ్దాస్, సత్తవ్వ, సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా ఉపాధి హామీ పనులు

బోథ్, ఏప్రిల్ 4 : మండలంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గురువారం 4,957 మంది కూలీలు పనులకు హాజరయ్యారు. కన్గుట్ట, బోథ్, కుచులాపుర్, ధన్నూర్(బీ), పొచ్చెర, కౌట(బీ) గ్రామాల్లో కూలీలు పనులకు వెళ్తున్నారు. వ్యవసాయ పనులు దాదాపుగా ముగియడంతో తెల్లవారుజామునే పలుగు పార చేతపట్టుకొని పనులకు వెళ్తున్నారు. సీసీటీ, మట్టి కట్టలు, రాళ్ల కట్టలు, చెరువులో పూడికతీత పనులు చేస్తున్నారు. ఏపీవో జగ్దేరావ్, ఎంపీడీవో రమేశ్, ఎంపీవో మహేందర్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు గ్రామాల్లో తిరుగుతూ కూలీలు పనులకు వెళ్లేలా ప్రోత్సహిస్తున్నారు. దీంతో కూలీలు పనులు చేయడానికి ముందుకు వస్తున్నారు.

కుమ్రం భీం కాలనీలో బోర్లు ఏర్పాటు

బోర్‌ను ప్రారంభిస్తున్న రాష్ట్ర కార్య నిర్వహణాధ్యక్షుడు గొడం గణేశ్

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 4 : మావల మండలంలోని కుమ్రం భీం కాలనీ ఆదివాసులకు ఇంటి పట్టాలతో పాటు మౌలిక వసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తుడుందెబ్బ రాష్ట్ర కార్యనిర్వహణాధ్యక్షుడు గొడం గణేశ్ ఆరోపించారు. అధికారులు, ప్రభుత్వం స్పందించకపోవడంతో తుడుందెబ్బ, కుమ్రం భీం కాలనీ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో కాలనీలో సొంతంగా ఐదు బోర్లు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

15లోగా దరఖాస్తు సమర్పించాలి

ఎదులాపురం, ఏప్రిల్ 4 : అత్యవసర సేవా శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కోసం ఈ నెల 15వ తేదీలోగా ఉద్యోగుల వివరాలతో కూడిన దరఖాస్తు సమర్పించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం ఆయన ఛాంబర్‌లో సంబంధిత నోడల్ అధికారులతో పోస్టల్ బ్యాలెట్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఎసెన్షియల్ సర్వీస్ (ఏవీఈఎస్) ఉద్యోగులకు ఎలక్షన్ కమిషన్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు వెసులుబాటు కల్పించినందున ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని పార్లమెంట్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే ఎసెన్షియల్ సర్వీస్ ఉద్యోగులు ఫారం 12డి తీసుకొని వాటిని నింపి సంబంధిత శాఖల నోడల్ అధికారుల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమావేశంలో డీపీఆర్వో తిరుమల, డీఎంహెచ్వో రాథోడ్ నరేందర్, జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి హరింద్ర కుమార్, డీఎస్వో కిరణ్‌కుమార్, డీఎం సుధారాణి, ఫైర్ అధికారి కేశవులు, స్టేషన్ ఫైర్ అధికారి శివాజీ, జనరల్ మేనేజర్ దేవదాస్, స్టేషన్ మాస్టర్, ఆర్టీసీ డీఎం కల్పన పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★Wanted Agents, Associates Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253.
NT-311882-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

గట్టెపల్లిలో అలంకార ప్రాయంగా మారిన మిషన్ భగీరథ ట్యాంకు

ఎడ్లబండిపై ఏర్పాటు చేసిన డ్రమ్ము, క్యాన్లు

ఏజెన్సీలో తాగునీటి కష్టాలు

- నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేస్తేనే ఆదివాసులకు నీరు

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 4: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏజెన్సీలో తాగునీటి కష్టాలు తీవ్రమయ్యాయి. ఆదివాసీ గిరిజనులు ప్రతి సంవత్సరం వేసవి ప్రారంభంలోనే తాగునీటి కోసం ఎదురయ్యే అనేక సమస్యలతో నిత్యం పోరాటం చేస్తుంటారు. అనేక ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం లేదు. మండుతున్న ఎండల్లో గ్రామాల్లో బిందెడు నీటి కోసం వ్యవసాయ బావుల నుంచి తోడుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. ఇప్పటికైనా అధికారులు శాశ్వతమైన తాగునీటి సౌకర్యాలు కల్పించాలని ఆదివాసులు కోరుతున్నారు. దోందడ గ్రామ పంచాయతీ పరిధిలో ఆదివాసులు వ్యవసాయ బావి వద్దకు వెళ్లి తాగునీరు తెచ్చుకుంటున్నారు. నీళ్లు తేవడానికి ప్రత్యేకంగా ఎడ్లబండ్లపై ట్యాంకులు ఏర్పాటు చేసుకొని నీటిని తెచ్చుకుంటున్నారు. ఏప్రిల్ నెలలోనే ఇలాంటి పరిస్థితులు ఉంటే మే నెలలో ఏలా ఉంటుందో ఆదివాసులు వాపోతున్నారు.

చేతిపంపు వద్ద వరుసలైన్లో పెట్టిన బిందెలు

జగ్జీవన్‌రామ్ జయంతిని విజయవంతం చేయండి

ఉట్నూర్, ఏప్రిల్ 4: బాబూ జగ్జీవన్‌రామ్ 119వ జయంతిని విజయవంతం చేయాలని నిర్వహణ కమిటీ సభ్యులు బాపురావ్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో గల బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద జయంతి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ, బీసీలు సకాలంలో హాజరుకావాలని కోరారు.

గిరిజన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



ట్యాబ్ అందజేస్తున్న ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా

ఉట్నూర్, ఏప్రిల్ 4: గిరిజన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా సూచించారు. గురువారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక అవసరాల విద్యార్థి రాథోడ్ అనిల్‌కుమార్‌కు ట్యాబ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిభ కబర్చిన గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలతో సత్కరిస్తామన్నారు. రాథోడ్ అనిల్ తన పైచదువులకు ప్రోత్సాహకంగా ట్యాబ్ అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, విద్యార్థి తండ్రి శంకర్ పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించాలి

ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 4: సాలేవాడ(కే) గ్రామంలో ఈ నెల 10వ తేదీన అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించాలని న్యాయవాది కొమ్ము విజయ్ అన్నారు. గురువారం విగ్రహావిష్కరణ కమిటీ నాయకులతో కలిసి ఆయన నివాసంలో పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు గౌతమ్, సుభబూష్ వావల్కర్, కాంబ్లే ప్రజ్ఞశీల్, వికాస్ పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల సమావేశం

ఇచ్చోడ(సిరికొండ), ఏప్రిల్ 4: సిరికొండలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మహిళా సంఘాల నాయకులతో అమ్మ ఆదర్శ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో రాథోడ్ ఉదయ్‌రావ్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ వేయడం జరిగిందని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి వచ్చే నిధులు ఈ కమిటీ ద్వారానే ఖర్చు చేయాలని సూచించారు. పాఠశాలాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో కాంప్లెక్స్ హెచ్ఎం సునీల్, ఎంపీవో సంతోష్ కుమార్, ఐకేపీ ఏపీఎం సంతోష్ కుమార్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఈవో రాథోడ్ ఉదయ్‌రావ్

మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తే చర్యలు

విద్యార్థులతో షీటీం బృందం సభ్యులు

తాంసి, ఏప్రిల్ 4: ఆకతాయిలు మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని షీటీం ఇన్‌చార్జి సుశీల అన్నారు. గురువారం కప్పర్ల గ్రామంలోనిజడ్పీఎస్‌హెచ్ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు షీటీం విధులు, సైబర్ క్రైంపై అవగాహన కల్పించారు. ఎవరైనా పోకిరీలు ఫొటోలు దిగి మోసం చేసినప్పుడు, దిగిన ఫొటోలను మార్పింగ్ చేసి వేరే వ్యక్తులకు షేర్ చేస్తానని బెదిరించిన వెంటనే షీటీం నంబర్ 8712 65995 3కు ఫోన్ చేయాలని సూచించారు. ఎవరైనా బాధితులు డబ్బు నష్టపోయిన వెంటనే సైబర్ క్రైం నంబర్ 1930కు ఫోన్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ ఎం ఆనంద్‌రావ్, సభ్యులు పాల్గొన్నారు.

శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 4 : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన శనగ కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఏఎంసీ కార్యదర్శి రాజేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో పంటలకు గిట్టుబాటు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. శనగ కొనుగోలు కేంద్రాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధిపొందాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో ధరమ్‌సింగ్, అధికారులు తుమ్మల సునీల్‌కుమార్, లక్ష్మణ్, సురేశ్ పాల్గొన్నారు.

శనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ కార్యదర్శి

నేడు రామాలయ కమిటీ సమావేశం

బోథ్, ఏప్రిల్ 4 : సోనాల రామాలయంలో ఈ నెల 17వ తేదీన నిర్వహించే సీతారాముల కల్యాణ మహోత్సవ విధివిధానాలపై శుక్రవారం ఉదయం 10 గంటలకు రామాలయ కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు కమిటీ అధ్యక్షుడు జీవీ రమణ, ప్రధాన కార్యదర్శి రామగిరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రభుత్వ ఉద్యోగులు, యువజన సంఘాల నాయకులు, యువకులు హాజరు కావాలని కోరారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

జైనథ్, ఏప్రిల్ 4 : విద్యార్థులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి సుచల అన్నారు. గురువారం గిమ్మ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్‌లో జాతీయ అయోడిన్ లోపం రుగ్మతల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా సాల్ట్ సర్వే నిర్వహించారు. 90 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. సాల్ట్, యూరిన్ శాంపిల్స్ ల్యాబ్‌కు పంపించారు. అలాగే మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో పీహెచ్‌సీ వైద్యాధికారి నయనథ విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో హెచ్ఈవో అనిత, సీహెచ్‌వో అంజయ్య, ఏఎన్‌ంలు లీల, రుక్మిణి, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారికి వినతి

వినతి పత్రం ఇస్తున్న జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 4: దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఏకోపాధ్యాయ పాఠశాలల, పిల్లల వివాహాలు ఉన్న ఉపాధ్యాయులకు పదో తరగతి మూల్యాంకనం నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ సమైక్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, జాలంధర్ రెడ్డి గురువారం ఆదిలాబాద్‌లో డీఈవో ప్రణీతను కలిసి వినతిపత్రం ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన డీఈవో ఆసక్తి ఉంటే మూల్యాంకనం విధుల్లో ఉపాధ్యాయులు చేరవచ్చని చెప్పినట్లు వారు తెలిపారు.

ఉపాధి హామీ పనులు కల్పించాలి

ఇంద్రవెల్లి: ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో భాస్కర్

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 4: ఉపాధి హామీ పథకం ద్వారా అందరికీ పనులు కల్పించాలని ఎంపీడీవో భాస్కర్ అన్నారు. గురువారం ఇంద్రవెల్లి, వడగాం గ్రామ పంచాయతీ పరిధిలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనులు చేస్తున్న కూలీల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు చేస్తున్న కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను సూచించారు. ఎండలను దృష్టిలో పెట్టుకొని పనులు చేయాలన్నారు. పని చేసిన కూలీల పేర్లు మస్టర్‌లో సక్రమంగా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో జాదవ్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చోడ, ఏప్రిల్ 4 : ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. గురువారం ఇచ్చోడ శివారులో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. కూలీకి వచ్చిన వారి సంతకాలు తీసుకోవాలన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ వంద రోజులు పనికి రావాలని సూచించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

అటవీ శాఖలో 'వన్ నేషన్.. వన్ పర్మిట్' అమలు

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 4: అటవీశాఖలో వన్ నేషన్.. వన్ పర్మిట్ విధానం అమలు చేస్తున్నట్లు బాసర సర్కిల్ సీసీఎఫ్ శరవణన్ పేర్కొన్నారు. గురువారం నిర్మల్ అటవీశాఖ కార్యాలయంలో సామిల్ యజమానులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో అడవులకు నిప్పు పెట్టడం ప్రమాదకరమన్నారు. గతంలో కర్ర కొనుగోలు చేసిన వారికి సామిల్ యజమానులే పర్మిట్ ఇచ్చేవారని ఇప్పుడు ఆపద్ధతి లేదని చెప్పారు. సామిల్ యజమానులు కర్రను విక్రయించిన పుడు అనుమతులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. రైతులు పంట పొలాల్లోని టేకు, ఇతర చెట్లను తొలగించాలన్నా ఆన్‌లైన్‌లోనే అటవీశాఖ అనుమతులు పొందాల్సి ఉంటుందని వివరించారు. సామిల్ యజమానులకు ఆన్‌లైన్ దరఖాస్తు విధానం పై అవగాహన కల్పించారు. సమావేశంలో నిర్మల్ డీఎఫ్‌వో పాల్గొన్నారు.

ఆపిల్ తోట సందర్శన

జైనథ్(బేల), ఏప్రిల్ 4 : బేలలోని కీర్తన డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర, చరిత్ర విద్యార్థులు గురువారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం ధనోర గ్రామంలోని సేంద్రియ వ్యవసాయ క్షేత్రంలో ఆపిల్ తోటను సందర్శించారు. ఈ సందర్భంగా సీనియర్ వృక్ష శాస్త్ర అధ్యాపకుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ వరప్రసాద్‌రావ్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ఆపిల్ పంటల సాగు చాలా అరుదు అన్నారు. ఆపిల్‌తో పాటు వాటర్ ఆపిల్ ఇంకా అనేక పంటలను ఇక్కడ సేంద్రియ పద్ధతిలో సాగు చేయడం చాలా గొప్ప విషయమన్నారు. యువకులు కొత్త పంటలు సాగు చేసి ఆదర్శంగా నిలవాలన్నారు. అదేవిధంగా చరిత్ర విద్యార్థులు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం జోడెఘాట్‌లోని కుమ్రం భీం సమాధి, మ్యూజియం సందర్శించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గేడం ప్రవీణ్, సీనియర్ అధ్యాపకులు అమోల్, సంజీవ్, బిందు, సౌందర్య, హెర్బరియం కీపర్ అర్చన పాల్గొన్నారు.

జోడెఘాట్‌లో విద్యార్థులతో అధ్యాపకులు, ప్రిన్సిపాల్

గోవిందపూర్‌లో వైద్య పరీక్షలు

భీంపూర్, ఏప్రిల్ 4 : భీంపూర్ మండలం కామట్‌వాడ గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్త గోవిందపూర్‌లో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అందరికీ రక్త పరీక్షలు చేశారు. ఈ శాంపిళ్లను పరీక్షలకు పంపుతున్నామని వీటి ఫలితం వచ్చిన తర్వాత ఇక్కడి ఆరోగ్య పరిస్థితుల కారణాలు కొంతయినా తెలిసే అవకాశం ఉన్నదని వైద్యాధికారి నిఖిల్‌రాజ్ అన్నారు. శిబిరంలో సిబ్బంది జ్ఞానేశ్వర్ , గంగాధర్ , సుజాత, సరస్వతి, అంగన్‌వాడీ కార్యకర్త ప్రేమల , ఆశకార్యకర్త సురేఖ పాల్గొన్నారు.

కొత్త గోవిందపూర్‌లో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

రాష్ట్ర స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

ఉట్నూర్‌రూరల్: ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో అధ్యాపకులు

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 4 : విజ్ఞాన ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉట్నూర్ విద్యార్థులు మ్యాథమెటిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఐ శ్రావణి ఆధ్వర్యంలో విద్యార్థులు పూజ, చంద్రకళ, నగేశ్, శేఖర్, అమృత్ నిత్య జీవితంలో మ్యాథమెటిక్స్ ఉపయోగాలు ప్రాజెక్టును రూపొందించారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ నెల 3వ తేదీన హైదరాబాద్‌లోని రూసా రిసోర్స్ సెంటర్‌లో తమ ప్రాజెక్టును, అందులోని విశేషాలను విజయవంతంగా ప్రదర్శించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రవి కిరణ్, అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.

ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 4: నిత్య జీవితంలో గణితం యొక్క ఉపయోగాలు అనే అంశంపై హైదరాబాద్‌లోని రూసారిసోర్స్ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. గురువారం కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జాడి రవికిరణ్ ప్రాజెక్టు రూప కల్పనలో సహకరించిన గణిత అధ్యాపకురాలు డాక్టర్ శ్రావణి, విద్యార్థులు పూజ, చంద్రకళ, నగేశ్, శేఖర్, అమృత్‌కు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సంగీత, శ్రీధరదేవి, రాణి, జావిద్, రాజశేఖర్, రవీందర్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలి

తానూర్, ఏప్రిల్ 4 : చెక్‌పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలని భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం మండలంలోని బెల్తరోడ చెక్‌పోస్టును సందర్శించి వాహనాలు, ఆర్‌టీసీ బస్సులో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. నిషేధిత వస్తువులు, మద్యం, నాటుసారా, డబ్బు, ధ్రువపత్రాలు లేని విలువైన వస్తువులు రవాణా జరుగకుండా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఇక్కడ ఎస్ఐ లోకం సందీప్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.